మానవ శరీరంలోని వ్యవస్థలు

జీర్ణక్రియ

1. తిన్న ఆహారం రక్తంలో కలవడానికి అనుకూలంగా మారేట్లు చేసే ప్రక్రియ?

జ. జీవక్రియ

2. జీర్ణరస గ్రంధులు ఉండే భాగం?

జ. నోటిలో, జీర్ణాశయంలో, చిన్నప్రేగుల్లో

3. ఆహారంలోని పిండి పదార్థాలను చక్కెరగా మార్చేది?

జ. లాలాజలం

4. చిన్న పిల్లల్లో ఉన్న పాలదంతాల సంఖ్య?

జ. 20

5. మానవుడిలో శాశ్వత దంతాలు?

జ. 32

6. దంతసూత్రం?

జ. 2,1,2,3/2,1,2,3

7. నోటిలో విసురు దంతాల సంఖ్య?

జ. 6 + 6 = 12

8. జామకాయ తిన్నప్పుడు ఉపయోగించే దంతాలు?

జ. కొరకు దంతాలు

9. బఠానీలు తింటున్నప్పుడు ఉపయోగించే దంతాలు?

జ. నములు దంతాలు

10. చెరకు, మాంసం తిన్నప్పుడు ఉపయోగించే దంతాలు?

జ. కోరదంతాలు

11. ఆహార పదార్థాలను పిండిలా విసరడానికి ఉపయోగించే దంతాలు

జ. విసురు దంతాలు

12. జీర్ణాశయంలో చేరిన ఆహార పదార్థాలు ద్రవరూపంలోకి మారడాన్ని ఏమంటారు?

జ. ఖైమ్

13. జీర్ణాశయంలో జఠర రసాన్ని స్రవించే గ్రంధులు?

జ. జఠర గ్రంధులు

14. జఠర రసం వల్ల జీర్ణాశయంలో ప్రయోజనం?

జ. ఆహారంలోని మాంసకృత్తులు జీర్ణం చేస్తుంది

15. చిన్నప్రేగులోని లోపలి భాగం?

జ. ఆంత్రమూలం

16. కాలేయం స్రవించే రసం

జ. పైత్యరసం

17. చిన్నప్రేగు అంతిమ భాగం?

జ. ఇలియం

18. అంత్ర గ్రంధులు, అంత్రస్రావాన్ని ఎక్కడ ఉత్పత్తి చేస్తాయి?

జ. చిన్నప్రేగుల్లో

19. చిన్నప్రేగులో వేళ్లలాంటి భాగాలతో జీర్ణమైన ఆహారాన్ని గ్రహించేవి?

జ. చూషకాలు(విల్లై) (ఉపకళాకణాలు)

20. జీర్ణమైన ఆహారం చిన్నప్రేగుల గోడల ద్వారా రక్తంలో కలవడాన్ని ఏమంటారు?

జ. శోషణం

21. ఏ విధమైన జీర్ణక్రియ జరగని భాగం?

జ. పెద్ద పేగు

22. త్వరగా జీర్ణం కావాలంటే ఆహారంలో ఏవి ఉండాలి?

జ. పీచు పదార్థాలు

23. జీర్ణ వ్యవస్థలో జీర్ణం కాని ఆహారంలో నీటిని పీల్చుకునే భాగం?

జ. పెద్దపేగు

24. ఆహారంలో ఉండే క్లిష్టమైన స్థూల ఆహార అణువులు సరళమైన సూక్ష్మ అణువులుగా మారడమే?

జ. జీర్ణక్రియ

25. జీర్ణవ్యవస్థ కుడ్యంలో ఆహారాన్ని కదిలించడానికి సహాయపడేవి?

జ. కండర కణాలు

26. ఏకకణ జీవుల ఆహారం?

జ. సూక్ష్మమైన ఘనరూప ఆహారం

27. రిక్తిక అంటే?

జ. త్వచం ఆవరించి ఉన్న ప్రదేశం

28. ఏకకణ జీవుల్లో జరిగే జీర్ణక్రియ ఒకే కణంలో జరుగుతుంది కాబట్టి వీటిని ఏమంటారు?

జ. కణాంత జీర్ణక్రియ

29. బహుకణ జీవుల్లో కణాంతర జీర్ణక్రియ ఎక్కడ జరుగుతుంది?

జ. లైసోసోముల్లో

30. జీర్ణక్రియ జరగడంలో ఉత్ప్రేరకంగా పనిచేసేది?

జ. ఎంజైమ్‌లు

31. జలవిశ్లేషక చర్యలను ఉత్ప్రేరించే ఎంజైమ్‌లను ఏమంటారు?

జ. హైడ్రోలేసులు

32. ఏ క్లిష్టమైన అణువుమీద ఎంజైమ్‌ల చర్య జరుగుతుందో, ఆ అణువు ?

జ. అధస్త్సరం

33. పిండి పదార్థాలమీద చర్య జరిపే ఎంజైమ్‌లు?

జ. ఎమైలేసులు, సాకారిడేసన్

34. కొవ్వుల మీద చర్య జరిపే ఎంజైమ్‌లు?

జ. లైపేసన్

35. ప్రొటీన్‌ల మీద చర్య జరిపే ఎంజైమ్‌లు?

జ. ప్రోటియేసన్

36. హైడ్రోజన్ అణువుల గాఢత?

జ. p^h

37. ఎంజైమ్ పేరు చివర జెన్ అనే పదం దేన్ని సూచిస్తుంది?

జ. చైతన్య రహిత ఎంజైమ్‌ను

38. పెప్సిన్ చైతన్య రహిత రూపం?

జ. పెప్సినోజన్

39. ఏ రకమైన చర్య వల్ల జీర్ణక్రియ ఎంజైమ్‌లు క్లిష్టమైన అణువులుగా విడగొడతాయి?

జ. జలవిశ్లేషణం

40. జీర్ణక్రియా ఎంజైమ్‌లు?

జ. ప్రొటీన్‌లు

41. జీర్ణవ్యవస్థలో ఎంజైమ్‌లను విడుదల చేసేవి?

జ. గ్రంధికణాలు

42. నోటిలోని ప్రదేశాన్ని ఏమంటారు?

జ. అస్య కుహరం

43. జీర్ణక్రియ ఎక్కడ ప్రారంభమవుతుంది?

జ. అస్యకుహరంలో

44. నోటిలోని లాలాజల గ్రంధులు?

జ. 3 జతలు 1. పెరోటిడ్ 2. అధోజిహ్వకం 3. అధోజింబిణ

45. చెవికి దగ్గరగా ఉండే లాలాజల గ్రంధులు?

జ. పెరోటిడ్

46. లాలాజలంలో ఉండే ఎంజైమ్‌లు?

జ. టయలిన్ (ఎమైలేస్)

47. ఎమైలేస్ ఎంజైమ్ ఏ పదార్థాలపై చర్య జరుపుతుంది?

జ. పిండి పదార్థాలను, మాల్టోజ్ చక్కెరలుగా

48. వాయునాళంలోకి ఆహారం వెళ్లకుండా అడ్డుకునేది?

జ. ఉప జిహ్వక(కొండ నాలుక)

49. పెరిస్టాలిటిక్ కదలికలు ఎక్కడ జరుగుతాయి?

జ. ఆహార వాహికలో

50. జీర్ణక్రియ ఎంజైమ్‌లు విడుదల కాని భాగం?

జ. ఆహార వాహిక

51. ఆహార వాహిక తెరుచుకునే జీర్ణాశయ భాగం?

జ. హార్థిక జీర్ణాశయం

52. ఆంత్రమూలంలోకి తెరుకునే జీర్ణాశయ భాగం?

జ. జఠర నిర్గమ జీర్ణాశయం

53. జఠర రసం రంగు?

జ. చిక్కగా, తేటగా, ఎండుగడ్డి రంగులో ఉంటుంది

54. జీర్ణాశయంలో ఆహారంలో ఉన్న బాక్టీరియాను చంపేది?

జ. హోడ్రోక్లోరికామ్లం

55. ఆమ్ల చర్యల వల్ల జీర్ణాశయ కుడ్యం నష్టపోకుండా రక్షించేది?

జ. శ్లేష్మ పదార్థం

56. జఠర రసంలోని ఎంజైమ్‌లు?

జ. పెప్సిన్, లైపేన్

57. ప్రొటీన్‌లను పెప్టోన్‌లు, ప్రొటియొసన్‌లుగా మార్చే ఎంజైమ్‌లు?

జ. పెప్సిన్

58. కొవ్వులను, కొవ్వు ఆమ్లాలు, గ్లిజరాల్‌గా మార్చే ఎంజైమ్?

జ. లైపేన్

59. చిన్నపిల్లల్లో పాలను పెరుగుగా మార్చే ఎంజైమ్?

జ. రెనిన్

60. పిత్తాశయం ఏ ఆకారంలో ఉంటుంది?

జ. పియర్

61. పైత్యరసం తాత్కాలికంగా ఎక్కడ నిల్వ ఉంటుంది?

జ. పిత్తాశయం

62. మానవుల్లో పైత్యరసం వేటి మిశ్రమం?

జ. పనుపు, బంగారు, బూడిద రంగుల మిశ్రమం

63. సోడియం కొలేట్, సోడియం డి ఆక్సికొలేట్ అనేవి ?

జ. పైత్యరస లవణాలు

64. బైలిరూబిన్, బైలివిరుడిన్ అనేవి?

జ. పైత్యరస వర్ణకాలు

65. పైత్యరస వర్ణకాలు ఎలా ఏర్పడతాయి?

జ. హిమోగ్లోబిన్ విచ్ఛినమై

66. పైత్యరసంలోని ఎంజైమ్‌లు?

జ. లేవు

67. పైత్యరస లవణాలు కొవ్వులను కొల్లాయిడ్ రేణువులుగా మార్చడాన్ని ఏమంటారు?

జ. ఎమల్సిఫికేషన్

68. పచ్చ కామెర్లు ఎలా ఏర్పడతాయి?

జ. పైత్యరసం రక్తంలో కలిసి శరీరంలో వ్యాపించడం వల్ల

69. జలవిశ్లేషక ప్రొటీన్‌లు?

జ. ట్రిప్సిన్, కైమో ట్రిప్సిన్

70. ఐలెట్స్ ఆఫ్ లాంగర్ హెన్స్ కణాలు ఉండే భాగం?

జ. క్లోమం

71. ఇన్సులిన్‌ను స్రవించేది?

జ. లాంగర్ హెన్స్ కణాలు

72. సక్కస్ ఎంటిరీకస్ ఉండే భాగం?

జ. చిన్నప్రేగు మధ్యలో

73. చిన్నపేగు పొడవు

జ. 7 మీ

74. పెద్దపేగు, శేషాంత్రికం కలిసే చోట వేలు లాంటి నిర్మాణం?

జ. ఉండుకం

75. మానవుడి జీర్ణవ్యవస్థలో నిరుపయోగమైంది?

జ. అవశేషావయం(ఉండుకం)

విసర్జన క్రియ

76. నత్రజని సంబంధిత వ్యర్థ పదార్థాలను శరీరం నుంచి బయటకు పంపాడాన్ని ఏమంటారు?

జ. విసర్జన

77. ముఖ్యమైన విసర్జక అవయవాలు?

జ. మూత్రపిండాలు

78. మానవ శరీంలో మూత్రపిండాలు ఎక్కడ ఉన్నాయి?

జ. ఉదర కుహరంలో వెన్నుముకకు ఇరు వైపులా

79. ముత్రపిండాల ద్వారా జరిగే రక్త ప్రసరణ వేగం?

జ. నిమిషానికి 100 నుంచి 120 మిల్లీ లీటర్లు

80. మూత్రపిండాలు ఓ రోజుకు వడపోసే నీటి పరిమాణం?

జ. 170 లీటర్లు

81. మూత్రపిండాలు మూత్రరూపంలో విసర్జించే నీటి పరిమాణం?

జ. 1.5 లీటర్లు

82. మూత్రపిండాల ఆకారం?

జ. చిక్కుడు గింజ

83. మూత్రపిండం పుటాకార తలం మధ్యలో ఉన్న నొక్కు?

జ. నాభి

84. మూత్రపిండం నిలువు కోతలో బయటి భాగం?

జ. వల్కలం

85. మూత్రపిండం నిలువు కోతలో లోపలి భాగం?

జ. దవ్వ

86. వల్కలం రంగు ముదురు ఎరుపు రంగులో ఉండగా దవ్వ రంగు?

జ. లేత ఎరుపు రంగు

87. ప్రతీ మూత్ర పిండంలో మూత్రకేశనాళికల సంఖ్య?

జ. 10 లక్షలు

88. మూత్రపిండాల క్రియాత్మక పరిమాణాలు?

జ. నెఫ్రాన్‌లు/మూత్రకేశనాళికలు

89. రక్తకేశ నాళికా గుచ్ఛం ఉండే భాగం?

జ. భౌమన్ గుళిక

90. రక్తకేశ నాళికా గుచ్ఛానికి మరో పేరు?

జ. గ్లోమ రూలస్

91. పెద్ద అణువులు, కణాలను వడపోసే గుళిక?

జ. భౌమన్ గుళిక

92. రక్తంలో లవణాలను కావాల్సిన స్థాయిలో ఉంచేది?

జ. మూత్రపిండాలు

93. మూత్రంలో లేత పసుపు పచ్చ రంగులో ఉండే నీటి, కర్బన పదార్థాల శాతం?

జ. 96 శాతం నీరు, కర్బన, అకర్బన పదార్థాల శాతం = 4

94. కృత్రిమ మూత్రపిండాలను మొదటిసారిగా ప్రవేశపెట్టిన వారు?

జ. 1943లో డచ్ దేశస్థుడు విలియం జె.కాఫ్

95. శరీరంలోని జలతుల్యతను కాపాడేది?

జ. మూత్రపిండాలు

96. హెన్లిశిక్యాన్ని కలిగి ఉండేది?

జ. నెఫ్రాన్‌లు

97. విసర్జన ముఖ్య లక్షణం?

జ. శరీరంలో అయాన్ల తులస్థితిని కాపాడటం

98. అమ్మోనియాను విసర్జించే జంతువు?

జ. పీత (జల చరాలు)

99. కప్పలు, మానవులు విసర్జించేవి?

జ. యూరియా

100. కీటకాలు, పక్షులు, సరీసృపాలు, విసర్జించే పదార్థాలు?

జ. యూరికామ్లం

101. హృదయం నుంచి మూత్రపిండానికి రక్తాన్ని తెచ్చేవి?

జ. వృక్క ధమని

102. మూత్రపిండం నంచి హృదయానికి రక్తాన్ని తీసుకుపోయే నాళాలు?

జ. వృక్కసిర

103. ప్రతి మూత్రపిండం మీద ఉండే వినాళ గ్రంధి?

జ. అధివృక్క గ్రంధి

104. మూత్రపిండంలో నిమిషానికి ఏర్పడే మూత్ర పరిమాణం?

జ. 120 మి.లీ

105. మూత్రవిసర్జన చిన్నపిల్లల్లో?

జ. అసంకల్పిత ప్రతీకారచర్య

106. కృత్రి పద్ధతి ద్వారా రక్తం నుంచి వ్యర్థ పదార్థాలను వేరు చేయడాన్ని ఏమంటారు?

జ. డయాలిసిస్

107. మూత్ర పిండంలోపల ఉండే దవ్వలో ఉండే సూచీ స్తంభాల సంఖ్య?

జ. 9 నుంచి 12 వరకు

108. వ్యర్థ పదార్థాలు వడబోసే భాగం?

జ. భౌమన్ గుళిక